# GOVERNMENT COLLEGE(AUTONOMOUS), RAJAHMUNDRY

Estd: 1853; An Autonomous Institution & Accredited by NAAC at Grade 'A+'

East Godavari District -533 103, Andhra Pradesh, India

(Affiliated to Adikavi Nanaya University, Rajamahendravaram, A.P -533296

| S.NO | ITEM | DETAILS |
|---|---|---|
| 1 | Activity details | Cyber Crime Awareness Programme |
| 2 | Date of Activity | 10-10-2025 |
| 3 | No of Volunteers participated | 86 |
| 4 | No. of Other Participants | 55 |
| 5 | Brief Note about activity | Cyber Crime Awareness programme was conducted in in Dr.BR Ambedkar seminar hall in our college<br>Created awareness on Cyber security, digital transactions, OTPs, APK files and social media to the youth. |

Cyber Crime Awareness programme was conducted in Government College (Autonomous)-Rajahmundry to the NSS Volunteers.

A cyber security awareness programme educates individuals on protecting themselves and their organizations from cyber threats.

Key points typically included:

1.Password Management and Authentication

2. Phishing and social engineering attacks

3. Safe browsing and email practices

4.Data protection and backup

5. Mobile device security

6.Incident response and reporting

The goal is to promote a culture of cyber security and reduce risks.

In this programme Principal Dr. Ramachandra RK, chief guest ASP Murali Krishna, Women Police Station CI Manga Devi, Suresh garu , NSS Co-Ordinator Smt K.Subhashini Devi, NSS Pos Dr.P.Murali Krishna, Sri H. Sri Ram Pavan, Dr.B.Bhavani and NSS Volunteers participated




Awareness by ASP Murali Krishna






Awareness by Principal Dr. Ramachandra RK

# సాక్షి
## తూర్పుగోదావరి

# సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన అవసరం

**ఏఎస్పీ మురళీకృష్ణ**

**కంబాలచెరువు:** సమాజంలో సైబర్ నేరాలు, సోషల్ మీడియా యాప్స్‌తో ఎన్నో నష్టాలు జరుగుతున్నాయని, వాటిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఏఎస్పీ ఎంబీఎన్ మురళీకృష్ణ అన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాలలో సైబర్ నేరాల నియంత్రణపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కళాశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, యాంటీ డ్రగ్స్, మహిళల రక్షణపై పలు విషయాలను వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ, మహిళలు సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్‌లను నేర్చుకోవాలన్నారు. మహిళలంతా శక్తి యాప్ డౌన్ చేసుకోవాలని సూచించారు. తద్వారా ఏ సమయంలోనైనా పోలీసుల సహాయం కోరవచ్చన్నారు. సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయని, గుర్తు తెలియని, అపరిచితులతో ఫోన్ కాల్స్, వాట్సాప్, ఫేస్‌బుక్ చాటింగ్‌కు దూరంగా ఉండాలన్నారు. ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దన్నారు. వ్యక్తిగత, బ్యాంక్ ఖాతా వివరాలు అపరిచితులతో పంచుకోవద్దన్నారు. ఫోన్లలో పేటీఎం, గూగుల్ పే, ఫోన్‌పే, కేవైసీలను అప్‌డేట్ చేయాలంటూ వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు వెంటనే 1930 ట్రోల్‌ఫ్రీ నంబర్, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సైబర్‌క్రైం.గవ్.ఇన్ వెబ్‌సైట్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే నష్టాలను తెలుసుకోవాలని చెప్పారు. యువత చెడు అలవాట్లవైపు ఆకర్షితులైతే తీవ్ర నష్టాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ కె.మంగాదేవి, సబ్ ఇన్‌స్పెక్టర్ అమీనా బేగం, జిల్లా సైబర్ ల్యాబ్ సిబ్బంది వై.సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.



సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

ABN ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
తూర్పుగోదావరి
జిల్లా వార్తలు
శనివారం 11 అక్టోబరు 2025 | 5




అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ మురళీకృష్ణ

# మహిళల సెల్‌ఫోన్లలో శక్తి యాప్ ఉండాలి : ఏఎస్పీ

రాజమహేంద్రవరం, అక్టోబరు 10(ఆంధ్రజ్యోతి): మహిళల సెల్‌ఫోన్లలో శక్తి యాప్ ఉంటే భద్రతాపరంగా అత్యవసర సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలని అదనపు ఎస్పీ (పరిపాలన) ఎన్‌బీఎం మురళీకృష్ణ పేర్కొన్నారు. ఆర్ట్స్ కళాశాలలో శుక్రవారం సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల వల్ల దుష్ప్రభావాలు, మహిళల రక్షణపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయన్నారు. గుర్తు తెలియని, అపరిచిత వ్యక్తులతో చాటింగ్, ఫేస్‌బుక్, వాట్సాప్ వంటి వాటికి దూరంగా ఉండడం శ్రేయస్కరమన్నారు. ఓటీపీలు ఇతరులకు చెప్పడం, ఏపీకే ఫైల్స్ ఓపెన్ చేయడం, బ్యాంకు ఖాతా వివరాలను అపరిచితులతో పంచుకోవడం వల్ల చిక్కుల్లోపడే ప్రమాదం ఉందన్నారు. పేటీఎం, గూగుల్‌పే, ఫోన్‌పే, కేవైసీ అప్‌డేట్ అంటూ వచ్చే మెసేజ్‌లకు స్పందించకూడదన్నారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబపరమైన నష్టాలు, మహిళలు స్వీయరక్షణ టెక్నిక్స్, పోక్సో చట్టం, సైబర్ నేరాలు జరుగుతున్న తీరుపై వివరించారు. మోసపోకుండా ఉండాలంటే అప్రమత్తతే తొలి ఆయుధంగా గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో మహిళా పీఎస్ ఇన్‌స్పెక్టర్ కె.మంగాదేవి, ఎస్సై అమీనాబేగం, జిల్లా సైబర్ ల్యాబ్ పోలీసులు వై.సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 11 అక్టోబర్ 2025
5
తూర్పుగోదావరి



# సైబర్ భద్రతపై అవగాహన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఆర్ట్స్ కళాశాలలఆర్ట్స్ కళాశాలల ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో సైబర్ భద్రతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి మురళీకృష్ణ, మహిళా పోలీస్ స్టేషన్ సిఐ మంగాదేవి, సీనియర్ సైబర్ నిపుణులు వైఎస్‌వి.సురేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ సైబర్ నేరాల రకాలు, వాటి నుంచి రక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. తెలియని ఎపికె ఫైళ్లు డౌన్‌లోడ్ చేయొద్దన్నారు. సందేహాస్పద అంతర్జాతీయ కాల్స్‌కు స్పందించరాదన్నారు. నకిలీ ఆన్‌లైన్ ఉద్యోగ ప్రకటనలను నమ్మరాదన్నారు. ఒటిపిలను ఎవరితోనూ పంచుకోరాదన్నారు. సీనియర్ సైబర్ నిపుణులు వై.ఎస్.వి. సురేష్ విద్యార్థులకు సైబర్ మోసాలు, ఫిషింగ్, ఆన్‌లైన్ స్కామ్‌లు గురించి వివరించి, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, స్నాప్‌చాట్ వంటి యాప్‌ల పట్ల వ్యవహరించాల్సిన తీరును వివరించారు. ఎఐ ఆధారిత ఫోటో ఎడిటింగ్ యాప్‌లను దూరంగా ఉంచాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1930 ఫిర్యాదు చేయాలని, లేదా www.cyber-crime.gov.inవెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. సిఐ మంగాదేవి మహిళలు, విద్యార్థుల కోసం రూపొందించిన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ శ్రీరామమూర్తి, ఎన్‌సిసి లెఫ్టినెంట్ డాక్టర్ ఈసుబ్ బాషా షేక్, డాక్టర్ కె.అనూష, సుభాషిణి, జి.రవితేజ, డాక్టర్ మురళీకృష్ణ, పవన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.



అవగాహనా కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

THE NEW INDIAN EXPRESS
GODAVARI
02 TADEPALLIGUDEM SATURDAY 11.10.2025

# ASP warns students to be cautious on cybercrimes




EXPRESS NEWS SERVICE
@ Rajamahendravaram

A Cyber security awareness program was organized on Friday at Dr BR Ambedkar Seminar Hall, Government College (Autonomous), in city under the auspices of the College NCC Wing. East Godavari Additional SP Murali Krishna, Women police station CI Mangadevi, and YSV Suresh, a senior Cyber expert, District Cyber Cell, participated as key speakers.

Addressing the gathering, ASP Murali Krishna elaborated on various types of Cyber crimes and urged students to exercise caution while using mobile phones and social media platforms. He advised not to download unknown APK files, not to lift suspicious international calls, and not to fall prey to fake online work-from-home job offers.

THE Hans India

SUNDAY 12 OCTOBER 2025 | THE HANS INDIA | VIJAYAWADA

# Women advised to learn self-defence techniques

HANS NEWS SERVICE
RAJAMAHENDRAVARAM



AN awareness seminar on protection from cybercrime, the dangers of narcotics, and women's safety was conducted for the students of Government College (Autonomous) on Saturday. Additional Superintendent of Police (Admin), NBM Murali Krishna, led the session, educating students on crucial safety measures.

Addressing the students, Murali Krishna elaborated on essential self-defence techniques for women and girls to protect themselves from sexual assault. He explained the potential dangers and pitfalls associated with the use of social media applications. Furthermore, he raised awareness about the POCSO (Protection of Children from Sexual Offences) Act and explained the significant benefits of the 'Shakti App'. He strongly urged all female students to download the app.

In the session on cyber safety, the Additional SP advised students to be cautious of unsolicited communication. "Avoid phone calls, WhatsApp messages, and chats with unknown individuals. Never share your OTPs with anyone," he cautioned. He also warned against sharing personal information or bank account details with strangers and advised students to ignore messages prompting them to update their KYC details. He informed the attendees that in case they fall victim to a cybercrime, they should immediately report it by calling the toll-free number 1930 or by filing a complaint on the national cybercrime portal, www.cybercrime.gov.in.

The programme also focused on the severe consequences of drug abuse. The Additional SP detailed the harmful effects of narcotics and stressed the responsibility of family members in ensuring that the youth do not fall prey to such destructive habits.

Inspector of the Women's Police Station, K. Mangadevi, Sub-Inspector (Shakti Team), Ameena Begum; and Cyber Lab Officer, Y. Suresh, principal of government college Dr. Ramachandra RK also spoke at the event. The seminar saw active participation from a large number of students and faculty members.

సాక్షి
తూర్పుగోదావరి

ఆదివారం । 12 । అక్టోబర్ । 2025

# ఆత్మ విశ్వాసంతో బాలికలు ముందుకు సాగాలి

- మహిళా, శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి

**కంబాలచెరువు:** సమాజంలో బాలికలు ధైర్యంగా, ఆత్మ విశ్వాసంతో ముందుకు సాగాలని మహిళా, శిశు సంక్షేమ శాఖ జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీదేవి అన్నారు. మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ అటానమస్ కళాశాలలో అంతర్జాతీయ బాలిక దినోత్సవం శనివారం నిర్వహించారు. ముఖ్య అతిథి శ్రీదేవి హాజరై, బాలికల హక్కులు, విద్యా భద్రత, స్వయం సమృద్ధిపై వివరించారు. ఆరోగ్యం పట్ల మహిళలు మరింత శ్రద్ధ వహించాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడుతూ, అంతర్జాతీయ బాలిక దినోత్సవం కేవలం వేడుక కాదని, అది బాలికా సాధికారతకు సంకేతమన్నారు. ప్రతి కుటుంబం, ప్రతి విద్యాసంస్థ, సమాజం బాలికలను గౌరవించి వారికి సమాన అవకాశాలు కల్పిస్తే భవిష్యత్తు మరింత ప్రకాశమవుతుందన్నారు. బాలికలను శక్తిమంతం చేయడమంటే కుటుంబాన్ని, సమాజాన్ని, దేశాన్ని, పటిష్టం చేయడమేనన్నారు. ప్రతి తల్లీతండ్రీ తమ కుమార్తెకు విద్య స్వేచ్ఛ, ఆత్మ విశ్వాసాన్ని ఇవ్వాలన్నారు. సైబర్ నేరాలపై అమ్మాయిలు మరింత జాగ్రత్తగా ఉండాలని మహిళా స్టేషన్ సీఐ మంగాదేవి సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీరామ్‌మూర్తి, మహిళా సాధికారత విభాగ సమన్వయకర్త డాక్టర్ పి.సురేఖ, బి.దుర్గాలక్ష్మి, జి.సుభాషిణి, డాక్టర్ కె.అనూష, పద్మ, ఇతర మహిళా అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



సీఐ మంగాదేవిని సత్కరిస్తున్న ప్రిన్సిపాల్, అధ్యాపకులు

www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 12 అక్టోబర్ 2025
5
తూర్పుగోదావరి



# ఘనంగా అంతర్జాతీయ బాలిక దినోత్సవం



ఆర్ట్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అధికారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

**రాజమహేంద్రవరం** ఆర్ట్స్ కళాశాల ఆవరణలో ఉన్న ఎస్‌టి పోస్ట్‌మెట్రిక్ గర్ల్స్ హై స్కూల్‌లో అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. డిఎంహెచ్ఒ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలిక ఒక కుటుంబానికి వెలుగు, ఒక తరం అభివృద్ధికి పునాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సత్యకుమార్ నల్లూరి, కంబాలపేట వైద్యాధికారి డాక్టర్ ఎం.అనూహ్య, హాస్టల్ వార్డెన్, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షమ్మీకుమార్, సుధీర్, సిసి రాజు వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఆర్ట్స్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ పీడీ శ్రీదేవి పాల్గొని బాలికల ఆరోగ్యం, ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కె, సిఐ మంగాదేవి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరామ్మూర్తి, మహిళా సాధికారత విభాగ సమన్వయకర్త డాక్టర్ పి.సురేఖ, బి.దుర్గాలక్ష్మి, జి.సుభాషిణి, డాక్టర్ కె.అనూష, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు. **గోకవరం** స్థానిక ప్రభుత్వ ఎస్‌టి గర్ల్స్ పోస్ట్ మెట్రిక్ హాస్టల్‌లో అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ విఘ్నేశ్వరరావు బాలికల ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. అనంతరం హాస్టల్ వార్డెన్ శంభుడు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం సంజీవయ్యనగర్‌లోని సాంఘిక సంక్షేమ హాస్టల్ బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **పెరవలి** మండలంలోని కానూరు పిహెచ్‌సి-2లో అంతర్జాతీయ బాలికా దినత్సవాన్ని నిర్వహించారు. పిహెచ్‌సి ఇన్‌ఛార్జ్ డాక్టర్ టి. లావణ్య బాలికల ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ డి.శాంతకుమారి, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈనాడు
తూర్పుగోదావరి
ఆదివారం అక్టోబరు 12, 2025
11

# బాలికలే కుటుంబానికి వెలుగు




రాజమహేంద్రవరం వైద్యం, శ్యామలా సెంటర్, న్యూస్‌టుడే: ● రాజమహేంద్రవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మహిళా, శిశు సంక్షేమశాఖాధికారిణి శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు.. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. వైస్ ప్రిన్సిపల్ శ్రీరామ్మూర్తి, పి. సురేఖ, బి. దుర్గాలక్ష్మి, జి. సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.